GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM HYDERABAD BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

---

# పారిశ్రామిక ప్రగతిలో మానవ వనరుల పాత్ర కీలకం

## జిఎస్ఐబి సదస్సులో ప్రొఫెసర్ శివరామకృష్ణ

పారిశ్రామిక ప్రగతిలో ముఖ్యంగా విజయవంతంగా సంస్థలను నిర్వహించడంలో మానవ వనరుల పాత్ర కీలకమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ఆధ్వర్యంలో బుధవారం తేది: 28-03-2018 న జరిగిన హెచ్ఆర్ నిపుణుల సదస్సును ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. పరిశ్రమలలో ఇతర కార్పొరేట్ సంస్థలలో వివిధ స్థాయిలలో ఉండే మానవ వనరులను నిరంతరం శిక్షణతో ఉత్పాదక లక్ష్యాల వైపు నడిపిస్తూనే పోటీకి మానసికంగా సిద్ధపరచాల్సి ఉందన్నారు. నైపుణ్యాల పెంపు సంస్థను లాభాల వైపు నడిపిస్తుందన్నారు.

హెచ్‌పిసిఎల్ మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ ఎన్.రాజారావు గౌరవ అతిధిగా హాజరయ్యారు. పోటీ ప్రపంచంలో నైపుణ్యం గల వ్యక్తులను నియమించుకోవడం ఎంత ముఖ్యమో వారు సంస్థను అంటి పెట్టుకుని ఉండేలా చూడటం అంతే ముఖ్యమన్నారు.

జిఎస్ఐబి జాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్, సదస్సు డైరక్టర్ ప్రొఫెసర్ వై.వి.రెడ్డి మానవ వనరుల ప్రాధాన్యతను వివరించారు.

సదస్సులో హెచ్‌పిసిఎల్ చీఫ్ మేనేజర్ సుధామోహన్, ఎన్‌టిపిసి సంస్థ జనరల్ మేనేజర్ ఎన్.హరికుమార్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ మానవ వనరుల విభాగం డైరక్టర్ దినేష్ కందవాల్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మానవ వనరుల విభాగం అధిపతి కెప్టెన్ శరవణన్, జిఎస్ఐబి ఛైర్‌పర్సన్ డాక్టర్ రాధా రఘురామ పాత్రుని తదితరులు పాల్గొని ప్రసంగించారు.

దివిస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సెంటర్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల మానవ వనరుల విభాగం అధికారులు పాల్గొన్నారు.

**తేది: 28-3-2018,** 
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**